వరుణ్‌కు కన్నీటి వీడ్కోలు

మామిళ్లగూడెం, నవంబర్ 20: గత నెల 29న అమెరికాలో హత్యయత్నానికి గురై చికిత్స పొందుతూ ఈ నెల 7న మృతిచెందిన పుచ్చా వరుణ్‌రాజ్(25)మృతదేహాన్ని సోమవారం ఖమ్మం తీసుకొచ్చారు. మామిళ్లగూడెంలోని అతని నివాసంలో మృతదేహాన్ని ఉంచారు. కొడుకు మృతదేహాన్ని చేసి తల్లిదండ్రులు రామ్మూర్తి, అరుణ, సోదరి శ్వేత కన్నీరుమున్నీరుగా విలపించారు. అనంతరం కన్నీటి వీడ్కోలు పలికారు.

బీఆర్ఎస్‌కు ఓటు.. అభివృద్ధికి చోటు : మంత్రి అజయ్

ఖమ్మం, నవంబర్ 20: బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలో ఉదయం 7వ డివిజన్, సాయంత్రం 22, 38వ డివిజన్ నందు అజయ్‌కుమార్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ మాట్లాడుతూ.. తుమ్మల 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరిని ఎదగనివ్వకపోగా వెన్ను పోటు పొడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నాకు వచ్చిన ప్రతి అవకాశాన్ని ఖమ్మం అభివృద్ధి కోసమే వినియోగించానని, ఇక ముందు ఇదే తరహాలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పువ్వాడ అన్నారు. ప్రజలు ఆలోచన చేసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోజ్‌లీనా, షకీనా, పాల్వంచ కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నమూనా బ్యాలెట్ చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఇంటింటి ప్రచారంలో పువ్వాడ అజయ్‌కు ఘన స్వాగతం

ఖమ్మం, నవంబర్ 20: నగరంలోని 53వ డివిజన్‌లో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, డివిజన్ నాయకులు కార్యకర్తలతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజలు అజయ్‌కుమార్‌పై ఉన్న అభిమానంతో ఇంటింటికీ మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో మాకు కల్యాణలక్ష్మి వచ్చింది సార్.. షాదీ ముబారక్.. మాకు పెన్షన్ వస్తుంది అయ్యా.. మాకు బీసీ రుణం వచ్చింది సార్.. కేసీఆర్ కిట్ ఇచ్చారు అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని, ఇంకా మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. మూడు బ్యాలెట్ బాక్స్ లు ఉన్నాయని, మొదటి బ్యాలెట్‌లో మొదటి గుర్తు అయిన మన కారు గుర్తుపై తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ రమాదేవి పాల్గొన్నారు.

విన్‌ఫీల్డ్ విద్యార్థికి 'నాట్య చంద్రిక' బిరుదు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 20: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌కు చెందిన మహతి ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన నాట్య పోటీల్లో ఖమ్మం విన్‌ఫీల్డ్ హైస్కూల్ విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరిచింది. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి హాసిని నాట్యచంద్రిక అవార్డును కైవసం చేసుకున్నది. హాసినీని పాఠశాల యాజమాన్యం గద్దె పుల్లారావు, మన్నె కిశోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్ అభినందించారు.

హాసినీని అభినందిస్తున్న యాజమాన్యం

TENDER NOTICE FOR CANTEEN

Tenders are invited from reputed Canteen Contractors who have experience in running Canteen at any Institution. The contract will be for one year to run the Canteen for 4000 students and 100 staff members in the premises of our Institute as per terms & conditions of the Institute. The Tender Form may be obtained from Reception of the Institute by paying Rupees 500/- (Five Hundred only). The last date for submission of tender in the office of the Institute is November 23, 2023.
Only complete and duly signed form will be accepted.
Principal : SR & BGNR Government Arts & Science College, Khammam.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ తస్లిమ**, భర్త : **షేక్ షరీఫ్**, తండ్రి : షేక్ ఉద్దండు, వయస్సు : 29 సం॥లు, నివాసం : ఇ.నెం. 2-19/1, గ్రామ పంచాయితీ రోడ్డు, రేజర్ల గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, వేంసూరు మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా లచ్చన్నగూడెం గ్రామ పంచాయితీ వేంసూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా లచ్చన్నగూడెం గ్రామములో వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 1459/ఆ/ఇ/2 మింజమలె 605 చ॥గ॥లకు **డాక్యుమెంట్ నెం. 2075/2023**గా గల స్థలమునకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు - ఆస్తి కొలత 55 అడుగులు, **దక్షిణం** : పోట్రు పుల్లారావు గారి ఇల్లు - ఆస్తి కొలత 99 అడుగులు, **పడమర** : గిప్పు పరిచిన వారి మిగులు స్థలము - ఆస్తి కొలత 55 అడుగులు, **ఉత్తరం** : అర్చేపల్లి మధుసూదన్‌రావు గారి స్థలము - ఆస్తి కొలత 99 అడుగులు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **లకావత్ సంతోషి**, భర్త : **శంకర్**, వయస్సు : 40 సం॥లు, వృత్తి : వ్యవసాయ కూలి, నివాసం : పంగిడి గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెస్సల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, ఈర్లపూడి రెవిన్యూ గ్రామ మిం.లి., పంగిడి గ్రామ పంచాయితి గ్రామ కంఠములోని ఇ.నెం. 2-11/2 గల Assessment No.149 స్థల విస్తీర్ణం : 395-44 చ॥గజములు = 330-63 చ॥మీ॥లో నిర్మించబడిన R.C.C. Roof hOuse (Including Toilets) గల ఇంటి నిర్మాణ వైశాల్యం : 380-92 చ॥అ॥ మరియు A.C.Sheet Roof Shed గల నిర్మాణ వైశాల్యం : 270-75 చ॥అ॥, **డాక్యుమెంట్ నెం. 4339/2023**గా గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : బదావత్ లాల్య గారి నివాస గృహము, **పడమర** : బానోత్ సరోజ గారి ఖాళీ స్థలం, **ఉత్తరం** : గ్రామ పంచాయితి రోడ్డు మరియు బానోత్ సుక్క గారి ఖాళీ స్థలము, **దక్షిణం** : ధరావత్ రాంచంద్ గారి నివాస గృహము మరియు ధరావత్ చందు గారి నివాస గృహము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **శీలం నర్సింహారెడ్డి**, తండ్రి: **నాగిరెడ్డి**, వయస్సు : 34 సం॥లు, వృత్తి : ప్రవేట్ ఉద్యోగి, నివాసం : కప్పలబంధం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్టారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారువారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, కప్పలబంధం గ్రామ పంచాయితీ, కల్లూరు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కల్లూరు శివారు కప్పలబంధం గ్రామంలో సర్వే నెం. 194/8/ఇ మింజమలె విస్తీర్ణం : 363-00 చ॥గ॥లకు సమానమగు 303.46 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 543/2021**గా గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : జాస్తి రామారావు గారి స్థలము, **పడమర** : కల్లూరు నుండి కప్పలబంధం పోవు రోడ్డు, **ఉత్తరం** : తల్లపురెడ్డి ప్రతాపరెడ్డి గారి ఇల్లు, **దక్షిణం** : జాస్తి రామారావు గారి ఇల్లు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542

పదికి పది స్థానాలు బీఆర్ఎస్ గెలబోతున్నది
బీఆర్ఎస్ నాయకుడు మానవతారాయ్

ఖమ్మం, నవంబర్ 20: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థులు అందరినీ ఓడిస్తామని.. డబ్బు అహంకారంతో అసెంబ్లీ గేటు దాటనివ్వమని అన్నట్లు కాదు.. పదికి పది సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మానవతారాయ్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లు లాగా కేసీఆర్ పాలన అందిచారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని కాదని, డబ్బులు ఉన్న వారికే టికెట్లు ఇచ్చారని, ప్రజల్లో బలం ఉన్న వారికి టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. మరోసారి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులు అందరూ గెలవబోతున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు తొగరు భాస్కర్, దేవదానం, మాజీ ఎంపీటీసీ ఐ.కృష్ణ షేక్ బాబా, యాకూబ్, బచ్చు చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మానవతారాయ్

అజయ్ గెలుపును కాంక్షిస్తూ సైకిల్ యాత్ర

ఖమ్మం సిటీ, నవంబర్ 20: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ సైకిల్ యాత్ర నిర్వహించ తలపెట్టామని బీఆర్ఎస్ నాయకులు గుండ్ల విజయ్‌భవానీ, త్రీటౌన్ బీసీ సెల్ సెక్రెటరీ నాగన్న, బోయిన నాగరాజు తెలిపారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆదేశాల మేరకు నియోజకవర్గం పరిధిలోని 60 డివిజన్లు, రఘునాథపాలెం మండల వ్యాప్తంగా సైకిల్ యాత్ర ఉంటుందన్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మంలోని బైపాస్ రోడ్ శ్రీశ్రీ హోటల్ దగ్గర నుంచి ప్రారంభమవుతుందని వెల్లడించారు. సైకిల్ యాత్రను మంత్రి అజయ్‌కుమార్ ప్రారంభిస్తారని, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో వేముల కార్తీక్‌కుమార్, ఎండీ మున్నా, ఎస్‌కే నాజ్, వెంకీ, రాజేష్, వరుణ్, రామకృష్ణ, కళ్యాణ్, కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315292

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్లకు సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
APGVB రీజనల్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ తెలుపబడిన మా శాఖల యందు ఖాతాదారులు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి రుణములు పొందియున్నారు. అట్టి రుణం మొత్తం సకాలంలో చెల్లించవలసినదిగా నోటీసులు పంపియున్నాము. గడువులోగా రుణం చెల్లించని కారణంగా తనఖా పెట్టిన బంగారు ఆభరణములను "ఎక్కడ ఎలాగ ఉన్నవి అలాగే" అనే ప్రాతిపదికపై ఈ క్రింద తెలియజేసిన శాఖలలో **చింతూరు** బ్రాంచ్ వారిచి **చింతూరు** బ్రాంచిలో, కూనవరం బ్రాంచి వారిచి **కూనవరం** బ్రాంచి నందు, **ఏన్కూరు** బ్రాంచి వారిచి **ఏన్కూరు** బ్రాంచి నందు, **నరసాపురం** బ్రాంచి **నరసాపురం శాఖ** నందు వేలం **ది.28.11.2023న సా॥4.00** గం॥లకు నిర్వహించబడును.

క్ర సం.	బంగారం రుణ ఖాతా నెం.	రుణ గ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములలో	శాఖ పేరు
1	73188328558	**కొవ్వాసి కన్నయ్య**, తండ్రి : భీమయ్య, కల్లగొండ గ్రా॥, చింతూరు మం॥, ఈస్ట్ గోదావరి జిల్లా.	14.44	చింతూరు
2	73191708089	**భూక్యా బాలు**, తండ్రి : భీమ్లా, అక్కినపురం తండా గ్రా॥, ఏన్కూరు మం॥, ఖమ్మం జిల్లా.	19.65	ఏన్కూరు
3	73199936867	**దుంపల జాకోబు**, తండ్రి : భూషణం, ఆరికాయలపాడు గ్రా॥, ఏన్కూరు మం॥, ఖమ్మం జిల్లా.	27.48	ఏన్కూరు
4	73191939516	**గంగాపూరి సుజాత**, తండ్రి : వీరస్వామి, కాచవరం గ్రా॥, కూనవరం మం॥, ఈస్ట్ గోదావరి జిల్లా	18.18	కూనవరం
5	73194848751	**వర్సా పాలమ్మ**, భర్త : భాస్కర్, వైట్ నాగారం, దుమ్ముగూడెం మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.	31.1	నరసాపురం

వేలం నియమ నిబంధనలు : (1) వేలం APGVB పైన తెలిపిన క్లస్టర్ బ్రాంచీల యందు జరుపబడును. (2). వేలంలో పాల్గొనదలచినవారు రూ. 10,000/- సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను. (3). విజయవంతమైన పోటీదారుడు డబ్బు మొత్తం వెంటనే చెల్లించి అభరణములు తీసుకొనవలెను. (4). ఆభరణములు వేలం సమయంలో మాత్రమే తనిఖీ చేసుకోవలెను. (5). సరియైన విలువ రానిచో లేదా ఏ కారణము లేకుండా వేలం రద్దు చేయుటకు బ్రాంచి మేనేజర్‌కు అధికారం కలదు. మిగతా వివరాలకు ఆయా శాఖల బ్రాంచి మేనేజర్లను సంప్రదించగలరు.

తేది : 20.11.2023
సం/- రీజినల్ మేనేజర్,
APGVB, కొత్తగూడెం రీజియన్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616